## ఉపాధ్యాయుల హేతు బద్ధీకరణ కొరకు తెచ్చిన జీఓ ఎమ్ ఎస్ నంబర్ .25ను రద్దు చేయాలి

4



కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
ఆదివారం 29 సెప్టెంబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# జర్నలిస్టులకు అండగా నిలిచిన లయన్స్ క్లబ్

- వరద బాధితులకు నిత్యావసరాల కిట్లు పంపిణీ
- ఆపదలో మేమున్నాం
- లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

విపత్కర పరిస్థితులలో వరద ముంపు బాధిత జర్నలిస్టులకు ఖమ్మం లయన్స్ క్లబ్ అండగా నిలిచింది. ఖమ్మం మున్నేరు వరద ముంపులో నిరాశ్రయులైనటువంటి బాధిత ప్రజలను ఆదుకుంటూన్నారు. అందులో భాగంగానే మున్నేరు వరద ముంపు బాధితులైనటువంటి జర్నలిస్టులకు చేయూతగా నిలిచారు. లయన్స్ క్లబ్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, గతంలో ఐఎంఏ జిల్లా కమిటీతో మాట్లాడి వరద ముంపు బాధిత జర్నలిస్టులకు నిత్యావసరాలు వస్తువుల కిట్లను అందించారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 21 మంది బాధిత జర్నలిస్టులకు నిత్యావసరాల వస్తువులతో పాటు రెండు దుప్పట్లను మిగతా 2లో..





## పత్తి కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్
- 5 సిసిఐ కేంద్రాలు, 10 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు

2





5

## దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెస్సెస్ డే వేడుకలు అదుర్స్

## ఏడో రోజూ కొనసాగిన అన్న క్యాంటీన్

2

## బహుజన బతుకమ్మను జయప్రదం చేయండి

3

# జర్నలిస్టులకు అండగా నిలిచిన లయన్స్ క్లబ్

(మొదటిపేజీ తరువాయి..)

అందజేశారు. స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. మున్నేరు వరద ముంపు నాటినుండి నగరంలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకున్నామన్నారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ సహకారంతో నిత్యవసర వస్తువులతో పాటు అవసరమైన వస్త్రములు దుప్పట్లను తమ పరిధిలో వారికి అందజేసి ఆపద సమయంలో తోడుగా ఉన్నామన్నారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తమ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. జర్నలిస్టులకు తాము అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీనివాసరావు, కోశాధికారి ఆర్తి గోవిందరావు, లయన్స్ రీజనల్ కోఆర్డినేటర్ డిపిసి రావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు ఎం దుర్గం నాగేశ్వరరావు టీ కృష్ణారెడ్డి, కవి రచయిత సీనియర్ జర్నలిస్టు కట్టెకోల చిన నరసయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలుపై సంబ ంధిత అధికారులతో సమీక్షించారు. వానాకాలం 2024-25 సీజన్ పత్తికొను గోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 1,99,700



ఎకరాలలో పంట వేయడం జరిగిందని, 1,79,730 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనాతో పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఖమ్మం జిల్లాలో 5 సిసిఐ కేంద్రాలు, 10 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పొడవు పింజ రకం పత్తి పంట క్వింటాల్ కి 7521 రూపాయలు, మధ్య పింజ రకానికి 7121 రూపాయల మద్దతు ధర ప్రకటించామని, అక్టోబర్ రెండవ వారం నుంచి పత్తి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, పత్తి పంట కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్, అవసరమైన పరికరాలు, మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు తాము పండించిన పత్తి పంట తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకొని కొనుగో లు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు.

# ఏడో రోజూ కొనసాగిన అన్న క్యాంటీన్

వనం నాగయ్య, కెరటం న్యూస్

శనివారం ఖమ్మం స్థానిక కాల్వొడ్డులో నందమూరి బాలయ్య బాబు అభిమాని నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో 7 వ రోజు ఏర్పాటు చేసిన "అన్నా క్యాంటీన్" ను డాక్టర్ తుమ్మల యుగంధర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడ్తుతూ అన్న ఎన్టీఆర్ గారి అభిమానులు ఈ అన్న క్యాంటీన్ ని సామాన్యుడికి అందుబాటులో ఉండాలని అనే ఆలోచనతో మన ఖమ్మం లో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం, 7 వ రోజు జరుగుతున్న అన్నా క్యాంటీన్ కీ సహకరించిన ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ నల్లమల్ల బాలకృష్ణ కి మరియు పాలేటి ప్రసాద్ గారి కుటుంబ



సభ్యులకి ధన్యవాదములు తెలుపుతూ, ఈ అన్న క్యాంటీన్ నిరంతరంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను , ఇలానే ఖమ్మం లో ఉన్న అన్న అభిమానులు మరియు అన్న మీద అభిమానం ఉన్నా ప్రతి ఒక్కరు ఈ అన్న క్యాంటీన్ కీ సహాయ సహకారాలు అందించాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లూరి శ్రీనివాస్ చౌదరి, వెల్లంపల్లి వెంకట్రావు, మిక్కిలేని నరేంద్ర,మహ్మద్ ఆశ్రీఫ్, నల్లమల వేణు, యలనాటి కోటేశ్వరరావు, అల్లే సాయి, మధు తారక్,కిరణ్,నాళం సతీష్, నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో స్మార్ట్ కిడ్జ విద్యార్థుల ప్రతిభ




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో వివిధ విభాగాల్లో తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. స్థానిక మౌంట్ ఫోర్ట్ హై స్కూల్లో ఆల్ భారత్ షోటో కాన్ కరాటే ఆర్గనైజేషన్ సంస్థ నిర్వహించిన కరాటే పోటీల్లో స్మార్ట్ కిడ్జ పాఠశాల కు చెందిన 14 మంది విద్యార్థులు కరాటే మెడల్స్ ను పొందారు.కటా, స్పారింగ్, కరాటే బెల్ట్ టెస్ట్ పోటీల్లో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పాఠశాలకు చెందిన అభయ్ కృష్ణ, వర్షిత్, యక్షిత్, శ్రీ తన్వి, నిరూప, రిషాన్ జాదవ్, మనీష్, ఆధ్యా,ధన్విశ్రీ సాత్విక్, యశస్విని, కీర్తన శ్రియ, దీపక్, పునర్వి తదితరులు పలు రకాల కరాటే బెల్టులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య , పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, కరాటే మాస్టర్ ఎర్ర నరేష్,ఉపాధ్యాయులు శనివారం ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళామణులకు వరం మహాలక్ష్మి పథకం : కాంగ్రెస్ నేత వడ్డెబోయిన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించినటువంటి 6 గ్యారెంటీలలో భాగంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మరియు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బట్టి విక్రమార్క ఆదేశానుసారం మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ పొందినటువంటి మహిళలకు ధృవీకరణ పత్రాలు 25వ డివిజన్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వద్దబోయిన నరసింహారావు చేతులు మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డేబోయిన నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి ఆరు పథకాలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేసినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇది సాధ్యమైంది అని తెలియజేశారు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి పర్యవేక్షించినారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు బండారు శ్రీనివాస్, ఏరువా కృష్ణమూర్తి, నోముల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు కాజా, ఆర్ పి వసంత, మరియు డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

# తెదేపా అచ్చం నాయుడుని కలిసిన భాగం రాకేష్

- భాగం ఫౌండేషన్ సేవలకు అచ్చం నాయుడు ప్రశంస





**విజయవాడ, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అధికార పార్టీ నాయకులు, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడును గోవిందపురం (ఏ) గ్రామానికి చెందిన భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్నారై భాగం రాకేష్...అచ్చం నాయుడి స్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి వందరోజుల ప్రజా రంజక పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని గుర్తు చేస్తూ భాగం రాకేష్ అచ్చం నాయుడుకు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం జిల్లా తేదేపా పార్టీ బలోపేతానికి జిల్లా శ్రేణులు ఎలా పని చేస్తున్నారని రాకేష్ ను అడిగి కొంత సమాచారం సేకరించారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. భాగం సేవా ఫౌండేషన్ పేరుతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండాలని భాగం రాకేష్ ను అభినందించి ప్రోత్సహించారు.

# మున్నేరు వరద బాధితులకు ఉచిత వైద్య శిబిరం

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (మందుల షాపుల) వారి ఆధ్వర్యంలో ది. 29-09-2024, ఆదివారం ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 2 గం॥ల వరకు ఉచిత వైద్య శిబిరమును ఏర్పాటు చేసినట్టు ఖమ్మం జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వైద్య శిబిరంలో రోగులకు రోగ నిర్ధారణ, రోగ విశ్లేషణ చేసి ఉచితముగా మందుల షాపుల అసోసియేషన్ వారు మందులు పంపిణీ చేయుదురు. మరియు ఈ శిబిరములో షుగర్ పరీక్షలు ఉచితంగా చేయబడును. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనుటకు ఖమ్మం నగరంలోని ప్రముఖ వైద్య నిపుణులు జనరల్ ఫిజీషియన్స్, ఛాతి వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు వైద్య సేవలు అందించుటకు పాల్గొననున్నారు.

శిబిర స్థలం.. నయా బజార్ స్కూల్, కాల్వఒడ్డు, ఖమ్మంలో నేడు ఆదివారం సమయం : ఉ.8 గం.ల నుండి మ.2గం.ల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని వారు తెలిపారు.

# బహుజన బతుకమ్మను జయప్రదం చేయండి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి :** ఖానాపురం హవేలి కటకం లక్ష్మీ అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో విమలక్క ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఖానాపురం ప్రాంతంలో జరగబోవు బహుజన బతుకమ్మను జయ ప్రధాని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీరనారి సావిత్రిబాయి పూలే జిల్లా అధ్యక్షులు పి ఆర్ దేవి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణ కొరకు రాష్ట్రవ్యాప్తంగా విమలక్క ఆధ్వర్యంలో జరుగు ఈ బహుజన బతకమ్మను ప్రతి ఆడబిడ్డ హాజరై జయప్రదం చేయవలసిన బాధ్యత ఉంది అన్నారు. అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి ఒకపక్క దొరసాని బతుకమ్మ నిర్వహిస్తుంటే తెలంగాణ బహుజన ఆడబిడ్డ బహుజన మహిళల స్థితిగతులు వివరిస్తూ గత 15 సంవత్సరాలుగా విమలక్క బహుజన బతకమ్మ నిర్వహించడం ఈ రాష్ట్రంలో ఒక విప్లవ ఆత్మక మార్పు కొనసాగుతుంది.. బహుజన సంస్కృతిలో ప్రత్యామ్నాయంగా జరిగే ఈ బహుజన బతుకమ్మను జయప్రదం చేయాలని అన్నారు. స్పర్శ భాస్కర్ గారు మాట్లాడుతు మహిళల పట్ల జరుగు అత్యాచారాల కారణాల వెనక సంవత్సరాల నుండి కొనసాగుతున్న బ్రాహ్మణీయ మనువాద ఆలోచనలేనని. పైవర్ణాల స్త్రీల కు ఒక న్యాయం కింది దళిత బహుజన స్త్రీలకు మరొక న్యాయం జరుగుతుందని అందుకే బహుజన స్త్రీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని. రాజకీయ వాటాకై బహుజన స్త్రీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బహుజన మహిళ నాయకులు మనీ, నాగలక్ష్మి, సత్యవతి, బహుజన నాయకులు లింగన బోయిన లక్ష్మణ్, బండి నాగేశ్వరరావు గౌడ్, అమర గాని వెంకన్న గౌడ్, ధారా వెంకయ్య, దక్కలి సురేష్, అబ్దుల్ రహీం, అడ్వకేట్ తిరుమల్ రావు, మేకల సుగుణ రావు, పోడకంటి రాంబాబు, పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలను ప్రజలు వ్యతిరేకించాలి:సిపిఎం






**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జమిలి ఎన్నికలను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పిలుపునిచ్చారు. స్థానిక త్రీ టౌన్ లో 48వ డివిజన్ సారధి నగర్ లో సిపిఎం శాఖా మహాసభలు మద్దెల పుల్లారావు , పెద్దపోలు రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ జమిలి ఎన్నికలు బిజెపి ఆర్ఎస్ఎస్ కి లబ్ధి చేకూర్చేదిగా ఉంటాయని ఆయన ఈ సందర్భంగా దయమెత్తారు ఈ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మత రాజకీయాలు పెంచి పోషించడం కోసమే ఈ జమిలి ఎన్నికలు తీసుకొస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు జమిలి ఎన్నికల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని ఆరోపించారు దేశవ్యాప్తంగా ఎన్నికల ఒకేసారి నిర్వహించి ఐదు సంవత్సరాలు పాటు ప్రజలపై అనేక భారాలు మోపుచ్చని బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని వీటివల్ల పెట్టుబడిదారులకే ప్రయోజనం చేకూరుతుందని దీనివల్ల ప్రజలకు తీవ్ర నష్టాలు ఎదురవుతాయని చాలా కష్టాలు ప్రజలు పడాల్సి వస్తుందని ఈ మహాసభల్లో పిలుపునిచ్చారు అందుకనే ప్రజలందరూ ఈ జమిలి ఎన్నికలను వ్యతిరేకించాలని ఆయన కోరారు

ఈ మహాసభల్లో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ, కార్యదర్శి వర్గ సభ్యులు పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు త్రీ టౌన్ కమిటీ సభ్యులు కందుల శ్రీధర్, సభ్యులు కన్నెగంటి శ్రీనివాసచారి, యు. భాస్కరరావు, యాడ్లపల్లి లక్ష్మయ్య, కన్యకంటి సుజాత, పోలుదాస్ సురేష్, పెరుగు బిక్షం, మేడకంటి శ్రీనివాస్ రెడ్డి, తోకల బాబు కృష్ణకుమారి, ఎస్కే రబ్బాని, అనుసూర్య, రాంబాబు, బసవయ్య, చిర్రా శీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హెతు బద్ధీకరణ కొరకు తెచ్చిన జిఓ ఎమ్ ఎస్ నంబర్ .25ను రద్దు చేయాలి

- **జాక్టో రాష్ట్ర కో చైర్మన్, ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు**



**కెరటం న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 28 దుమ్ముగూడెం :** ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పై తెలంగా రాష్ట్ర విద్యాశాఖ ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతొ ( వర్క్ అడ్జస్ట్మెంట్) విడుదలైన జీవో నెంబర్ 25 ఉత్తర్వులను ను సవరించాలని జాక్టో రాష్ట్ర కో చైర్మన్, ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మారాయి గూడెం జాక్టో ఆధ్వర్యంలో శనివారం అన్ని పాఠశాలలలో నల బ్యాడ్జీలతో నిరసన తెలుపగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిపిన నిరసన కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగ కల్లూరి జయ బాబు మాట్లాడు తూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీవో నెంబర్ 25 శాస్త్రీయంగా లేదని, 11 నుంచి 60 వరకు విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే బోధించడం అనేది పరోక్షంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటమే అని అన్నారు. తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడును ఏర్పా టు చేసి బోధిస్తే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుం దని. ఒకవైపు కొత్త డీఎస్సీ ద్వారా ఉపాధ్యా యులను నింపుతామని మరోవైపు డీఎస్సీ 2008 లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని తెలుపుతూ ఉపాధ్యాయ పోస్టులను హేతుబద్ధీకరించటం ఎలా సాధ్యమవుతుం దని ప్రశ్నించారు. జీవో నెంబర్ 25 ద్వారా హేతుబద్ధీకరించితే ఉపాధ్యాయులందరినీ ఎక్కడ ఉంచుతారని వీరు బోధించడానికి పాఠశాలల్లో ఖాళీలు ఉంటాయా అని అన్నారు ఈ అంశంపై విద్యాధికారులు ఆలోచించకుండానే, ఉపాధ్యాయ సంఘాల తో ఎటువంటి చర్చలు లేకుండానే జీవోలు విడుదల చేయటాన్ని ఆయన ఖండించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సీనియార్టీని గుర్తించకుండా ఎంఎన్ఓలుగా ఉన్న వారందరినీ మండల విద్యాధికారులుగా ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడంపై నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర ట్రెజరర్ సోయం హనుమంతరావు, మండ ల అధ్యక్షులు వాసం ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పూనం రమేష్, సోడి సత్యప్రసాద రావు ,తుర్రం నరసింహారావు, గొర్రె రామకృష్ణ, వర్ష సీతయ్య, పూసం హిందులత, అపక బాలరాజు, సోడి రాంబాబు, బోదెబోయిన కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం కై ఉద్యమించాలి

**విప్లవ ఉద్యమాలకు దిక్సూచి భగత్ సింగ్**



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారత స్వతంత్ర సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ పేర్కొన్నారు. స్థానిక మధిర కాంగ్రెస్ ఆఫీస్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మడుపల్లి లక్ష్మణ లక్ష్మణ్ మాట్లాడుతూ స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం గా ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని వారన్నారు పన్నెండేళ్ళ కే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవ్వ పోసుకొని ని 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క వారన్నారు ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని వారన్నారు జూలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ. ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో మీ బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి అమూర్ల త్యాగాలను కించపరిచే విధంగా వక్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యను కాషాయీకరణ వైపు తీసుకువెళుతూ శాస్త్రీయమైన ఆలోచనలను, శాస్త్రీయ విద్యను దూరం చేసే అందుకే మత భావాల గల పాఠ్యాంశాలను జాతీయ నూతన విద్యా విధానం పేరుతోను తీసుకొస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణను విధానాలకు వ్యతిరేకంగా చైతన్యం గల ఏఐఎస్ఎఫ్ నాయకత్వంలో విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారు. యూనివర్సిటిలను మూడు, నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను మరింత కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, కాషాయికరణ చేస్తుందని అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని వారి విమర్శించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సబ్ ఖమ్మం జిల్లా నాయకులు అన్నవరపు అయ్యప్ప మధిర డివిజన్ నాయకులు క్రాంతి సాయి మణికంఠ గోపి మోహన్ నవీన్ నరేంద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా.... పాటిబండ్ల యుగంధర్, కమర్తపు గోపాల్ రావు..



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** సీక్వెల్ నందు జరిగిన ది ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలలో ఎన్నికైనటువంటి పాటిబండ్ల యుగంధర్ ప్యానెల్ నుంచి అధ్యక్షునిగా పాటిబండ్ల యుగంధర్, కార్యదర్శిగా కమర్తపు గోపాల్ రావు కోశాధికారిగా శ్రీ పరమేశ్వర్ రెడ్డి మారెం రెడ్డి, సంయుక్త కార్యదర్శి -1 గా షేక్ రియాజ్ ఈసీ మెంబర్ -1 గా స్వేదన్ దొండేటి, ఈసీ నెంబర్ 4 గా రవికుమార్ పెరుమళ్ళపల్లి గెలుపొందినారు. అంతకుముందు ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి సభ్యులైన ఉపాధ్యక్షుడు -1 గా శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ కొనకంచి ( మల్లి), ఉపాధ్యక్షుడు -2 గా శ్రీ తమ్మినేని సాగర్, సంయుక్త కార్యదర్శి -2 గా శ్రీ రామ్మూర్తి చావా, ఈసీ నెంబర్-2 గా అనిల్ కుమార్ మావిలేటి, ఈసీ మెంబర్ -3 గా శ్రీ లాల్ ప్రతాప్ బానోత్ ఈసీ నెంబర్ -5 గా శ్రీ రాజగోపాల్ రెడ్డి బొల్లారెడ్డి గారు ఎన్నికైనారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో రేబిస్ పై అవగాహన సదస్సు..



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు పశుసంవర్ధక శాఖ వైరా ఆధ్వర్యంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వైరా పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ మానుకొండ రాకేష్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ వరల్డ్ రేబీస్ డే సెప్టెంబర్ 30న ప్రముఖ శాస్త్రవేత్త లూయి పాచ్చర్ మరణించిన రోజున ఆయన సేవలకు గాను 2007 సెప్టెంబర్ 30 న ప్రతి సంవత్సరం ప్రపంచ రేబిస్ దినోత్సవంగా నీర్వహించుకుంటునామని, ప్రతి సంవత్సరం 56,000 మంది ప్రజలు దీనివలన మరణిస్తున్నారని, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా రేబేస్ అంతం చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ర్యాబిస్ వ్యాధి వ్యాప్తి, నివారణ, కుక్క కరిచిన సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియజేయడం కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగత, ఎన్.ఎస్.ఎస్.పిఓ లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, మరియు వైద్య సిబ్బంది రవీందర్, రాకేష్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి ..



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:** సింగరేణి మండలం పెద్ద మడంపల్లి గ్రామానికి చెందిన ఎజ్జు తేజ (24) శుక్రవారం సాయంత్రం సంతూరు పెద్ద మడంపల్లి నుండి ఖమ్మం వచ్చి ఖమ్మంలో ప్రవేట్ ట్రావెల్ బస్సు కంపెనీ పని నిమిత్తం హైదరాబాద్ వెళుతుండగా చౌటుప్పల్ వద్ద తను ప్రయాణిస్తున్న బస్ ఆగిపోగా డ్రైవర్ తో పాటు బస్ దిగి చూస్తుండగా వెనకనుంచి వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొనగా స్పాట్ లోనే మృతి చెందాడు. తండ్రి ఎజ్జు ఏసు రత్నం ఆర్ఎంపీ గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇతనికి కూతురు కొడుకు టవర్ కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. చేతికి వచ్చిన కొడుకు మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ హృదయ దినోత్సవం

- **గుండె జబ్బులు రాకుండా ఉండడంపై అవగాహన కల్పించిన డాక్టర్ వీరబాబు...**




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రపంచ హృదయా దినోత్సవాన్ని మాటూరుపేట ప్రభుత్వ డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో ఆస్పత్రిలో సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం ఎక్ససైజ్,పండ్లు, కూరగాయలు,ఆకుకూరలు, చిరుధాన్యాలు,పప్పు ధాన్యాలు, పీచు పదార్థాలు కలిగిన కూరగాయలను ఎక్కువగా వాడటం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు. బిపి,షుగర్, లాంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, ఎక్కువ బరువు ఉన్నవారు రెగ్యులర్గా హెల్త్ చెకప్ చేసుకోవడం వలన గుండె జబ్బులు బారిన పడకుండా ఉండవచ్చు అని ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాసరావు , ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవం

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవ సందర్భంగా మండల పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీనిధి డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థులకు రేబిస్ వ్యాధి పై పశు వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేబిస్ వ్యాధి ప్రమాదకరమైనదని పెంపుడు కుక్కల యజమానులు సకాలంలో వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని, కరచిన కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపినారు ఈ సందర్భంగా స్థానిక పశు వైద్యశాల నందు కుక్కలకు రాబిస్ వ్యాధి టీకాలు చేసినారు కాలేజీ విద్యార్థులకు రాబిస్ అవగాహన సదస్సు మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు మెమొంటోలు అందజేసినారు

# దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెస్సెస్ డే వేడుకలు అదుర్స్

- **రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన వారసత్వాన్ని కొనసాగించాలని ఇన్చార్జి డిఐఈఓ సులోచన రాణి**
- **కృషి పట్టుదల లక్ష్యంతో చదువులలో రాణించాలి తాసిల్దార్ చంద్రశేఖర రావు**





**కెరటం న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 28 దుమ్ముగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన నిర్వహించిన ప్రెస్సర్స్ డే వేడుకలు అదుర్స్ అనిపించాయి. కళాశాల యాజమాన్యం విద్యార్థులు వేదికను సుందరంగా అలంకరించారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు విద్యార్థులు ఊగ్రుత లూగించే పాటలకి అదిరే స్టెప్పులు వేయగా అమ్మాయి లు సాంప్రదాయ నృత్యాలయిన భరతనాట్యం కూచిపూడి నృత్యాలు కనువిందు చేశారు. ఈ ప్రెసెర్స్ డే వేడుకలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని బి సులోచన రాణి దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇన్చార్జ్ డిఐఈ సులోచన రాణి కార్యక్రమన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పట్టుదలతో చదివి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయమని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని. అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు సాధించిన ఘనత, రికార్డుల చరిత్రను కళాశాల పేరు ప్రతిష్టలను రానున్న తరం విద్యార్థులు కూడా కొనసాగించాలని అన్నారు. దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదలతో తాము నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం కష్టపడి చదవాలని అన్నారు. దమ్మున్న దుమ్ముగూడెం లో కళాశాలకు నిష్ణాస్తులైన ప్రిన్సిపల్ అధ్యాపకులతో పాటు గ్రామస్తుల పూర్తి సహాయ సహకారాలు ఉండడం ఇది చక్కని కళాశాల అని చెప్పడానికి నిదర్శనం అని అన్నారు. కళాశాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మండలంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు ఏర్పాటుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. విద్యార్థులకు ప్రెస్సర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఇంచార్జ్ డి ఐ ఈ ఓ సులోచన రాణి కి దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ కి ఆహ్వానితులుగా హాజరైన వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ కి ప్రముఖులకు దుమ్ముగూడెం గ్రామ పెద్దలకు శాలువాలు కప్పి సన్మానించారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షులు వెంకట పుల్లయ్య, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ అధ్యక్షులు శేషుబాబు, సెక్రటరీ శంకర్, జి జే ఎల్ ఏ జిల్లా అధ్యక్షులు ఎండి ఖుర్షిద్ అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ - 475 అధ్యక్షులు శ్రీ నందికొండ వెంకన్న తెలంగాణ లెక్చరర్స్ అసోసియేషన్ - 711 అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు దుమ్ముగూడెం గ్రామ పెద్దలు కొత్తూరు సీతారామారావు కెల్లా వేణు హుస్సేన్ కర్రీ బుజ్జి దుమ్ముగూడెం ఆర్ఐ కల్లూరి వెంకటేశ్వర్ రావు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆర్వోబి మరమ్మత్తుల కోసం 70 లక్షల నిధులను మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్క

**మధిర అభివృద్ధి బట్టి విక్రమార్క తోనే : మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణం లో ప్రధాన రహదారిగా ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి గుంటలు పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆర్ఓబి మరమ్మత్తుల కోసం 70 లక్షల రూపాయలను మధిర నియోజకవర్గం శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా అన్నారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మధిర పట్టణాన్ని పట్టించుకోకుండా మధిర మున్సిపాలిటీని అస్తవ్యస్తం చేసిందన్నారు. ప్రజల్ని దోచుకోవడమే తప్ప మధిర పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు నెలల లోనే మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం, మధిర పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడపటం కోసం పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. మధిర పట్టణ ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ఆర్ఓబి మరమ్మత్తుల కోసం 70 లక్షల రూపాయలనునిధులు వెంటనే విడుదల చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల్లోనే పనులు మొదలుపెడతారన్నారు. మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం 120 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది, అలాగే మండలంలో లింకు రోడ్ల కోసం 320 కోట్ల రూపాయలు మంజూరు చేయటం, మహిళా సాధికారాతే లక్ష్యంగా ఇందిరమ్మ డైరీ నిర్మాణం చేయటం కోసం కృషి చేస్తున్నారు అని అన్నారు. మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే మోడల్ సిటీగా అభివృద్ధి చేయటం కోసం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్ ఓ బి మరమ్మత్తుల కోసం 70 లక్షల రూపాయలు మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ఐఎన్టియుసి సెల్ అధ్యక్షుడు బాజీ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, కోటా డేవిడ్, బోల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు, రామారావు, లక్ష్మారెడ్డి దూదేకుల జానీ మొదలగు వారు పాల్గొన్నారు.